# 2011 రాశిఫలాలు

## తుల

**జనవరి** ఈ మాసం చిరకాల మిత్రులను కలుసుకుని కష్టసుఖాలు విచారిస్తారు. సంఘంలో విశేష ఆదరణ పొందుతారు. ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుంది. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ముందుకు సాగుతారు. భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. అనుకున్నవి సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి. కోపతాపాలకు దూరంగా ఉండండి. విందు,వినోదాలలో పాల్గొంటారు. వాహన యోగం పొందుతారు.గ్రహణ జాగ్రత్తలు పాటించండి. నాగసింధూరం ధరించండి.

**ఫిబ్రవరి** ఈ మాసం వాక్చాతుర్యాన్ని ప్రదర్శించగలిగితే నూతన అవకాశాలు లభిస్తాయి. పొదుపుపైన దృష్టిని సారించగలుగుతారు. ఉష్ణ సంబంధిత ఇబ్బందులను ఎదుర్కొన వలసి వస్తుంది. మీపై ప్రచారంలో ఉన్న అపవాదులను రూపుమాపుకునే ప్రయత్నాలకు గాను శ్రీకారం చుడతారు. ప్రతివిషయాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తారు. మీ నడవడికి సూటిగా ఉంటుంది. జీవితభాగస్వామి అభిప్రాయాలకు ఎక్కువగా ప్రాముఖ్యతనిస్తారు. వ్రాత పూర్వక ఒప్పందాలు ఆశించిన రీతిలో ఉండవు. ప్రయాణాలు, చర్చలు అలసటకు గురి చేస్తాయి. నిత్యం రుద్రకవచం పఠించండి.

**మార్చి** చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయగలుగుతారు. ఇంటాబయటా అనుకూలమైన వాతావరణం నెలకొంటుంది. ఆప్తులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఇంతకాలం పడిన శ్రమకు కొంత ఫలితం దక్కుతుంది. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. గృహం కొనుగోలు అంశాలు సానుకూల పడతాయి. ఉద్యోగాలలో మంచి మార్పులు ఉంటాయి. రాజకీయ, కళారంగాలలోని వారికి విదేశీ పర్యటనలు ఉంటాయి. భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. నైతిక బాధ్యతలు విస్మరించారని మీపై దుష్ప్రచారం జరుగుతుంది.

**ఏప్రిల్** ఈ మాసం లీజులు, సబ్ లీజులు ప్రభుత్వ సంబంధమైన పనులు ప్రయాసమీద సానుకూల పడతాయి. దూరప్రాంత ప్రయాణాలకు, సరికొత్త నిర్ణయాల అమలుకు సరియైనసమయం కాదు. మిత్రులెవరో! శత్రువులెవరో! సరిగ్గా అంచనాలు వేయలేకపోతారు. వ్యక్తిగత చర్చలు జరిగేచోట కొత్తవారికి ప్రవేశం కల్పించకండి. ఇందువలన కొన్ని రహస్యాలు బహిర్గతమయ్యేసూచనలున్నాయి. చిన్నపాటి వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. నిత్యం రుద్రకవచం పఠించడం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించడం చెప్పదగినది.

Copyright © 2011 mulugu.com All Rights Reserved

Mulugu.com

**మే** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. ఋణాలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు. జీవిత భాగస్వామి సలహాతో కొత్త కార్యక్రమాలు చేపడతారు. బంధువుల ద్వారా అందిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. గృహం, స్థలాలు కొనుగోలు యత్నాలు సాగిస్తారు. మిత్రులు,సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. ఒక మంచి అవకాశం వెతుక్కుంటూ వస్తుంది. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. విద్యా సంబంధిత విషయాలు అనుకూలిస్తాయి. నిత్యం మహాలక్ష్మీదేవిని ఆరావళి కుంకుమతో పూజించండి.

**జూన్** ప్రముఖులతో ముఖ్యమైన విషయాలపై ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. ఈ క్రమంలో రహస్య సమాచారం వెలుగు చూస్తుంది. దైనందిన జీవితంలో మార్పులు అనివార్యం అవుతాయి. మధ్య వర్తులు, రాయబారాలు, పంచాయితీలు కోర్టు తీర్పులు వంటి వ్యవహారాలతో క్షణం తీరిక లేకుండా గడుపుతారు. ఒక నూతన వ్యక్తి పరిచయం వలన మీలో సరికొత్త ఆలోచనలు చోటు చేసుకుంటాయి. విచక్షణ లేని వారి వలన టీకప్పులో తుఫాన్ లాంటి సమస్యలు చెలరేగుతాయి. సంతానం విద్యపట్ల శ్రద్ధను చూపుతారు. అధికంగా శ్రమిస్తారు. వృత్తి, ఉద్యోగాల పరంగా అనుకూల స్థితి గోచరిస్తోంది.

**జూలై** ఈ మాసం కీలక వ్యవహారాలలో నిదానం అవసరం. కుటుంబ ఆరోగ్య సమస్యలు కాస్త చికాకు కలిగిస్తాయి. తెల్లజిల్లేడు వినాయకుని ప్రతిరోజు సిద్ధ గంధంతో పూజించడం చెప్పదగినది. ఋణాలు కొంత మేర తీర్చగలుగుతారు. గృహం వాహనాల కొనుగోలు యత్నాలు సాగిస్తారు. సంగీత, సాహిత్యాలపై దృష్టి సారిస్తారు. ప్రభుత్వ సంస్థల నుండి ఉత్తర్వులు ఆలస్యముగా అందుతాయి. బ్యాంక్‌లకు సంబంధించిన లావాదేవీలలో ఫైనాన్స్‌లకు సంబంధించిన లావాదేవీలలో జాగ్రత్త అవసరం. సాంకేతిక లోపాలు రావచ్చు జాగ్రత్త వహించండి. ప్రజాసంబంధాల విస్తృతికి అధిక ప్రాముఖ్యతనిచ్చి లాభపడతారు.

**ఆగస్టు** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ఆరోగ్యం వాహనాల విషయంలో మెలకువ అవసరం. మీ నైపుణ్యమునకు. తెలివితేటలకు గాను, సమాజములో మంచి గౌరవ-ప్రతిష్టలు లభిస్తాయి. “ సమావేశములకు , చర్చలకు అధ్యక్షత వహించమని ఆహ్వానిస్తారు. వ్యాపార రహస్యములను బయటికి వెల్లడి చేసే వ్యక్తుల విషయములో తగు జాగ్రత్తను వహించుట మంచిది. వాహనాలు నడిపే టప్పుడు జాగ్రత్త అవసరం. పాస్‌పోర్ట్, వీసాలకు సంబంధించిన విషయాలు అనుకూలిస్తాయి.

MULUGU.COM

Copyright © 2011 mulugu.com All Rights Reserved

**సెప్టెంబరు** ఈ మాసం ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. వివాదాలకు దూరంగా వుండడం మంచిది. బంధువర్గం నుండి శుభవార్తలు వింటారు. సంఘసేవా కార్యక్రమాలపై అసక్తి చూపుతారు. వృత్తి వ్యాపారాలలో మార్పులు వుంటాయి. షేర్లు, భూముల కొనుగోలులో నిదానం అవసరం. రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారికి అనుకూలంగా వుంటుంది. నూతన వస్తు, వస్త్ర,వాహన కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. ప్రింటింగ్, స్టేషనరీకి సంబంధించిన వ్యాపార వ్యవహారాలు లాభిస్తాయి. విదేశీ ఎగుమతులకు, దిగుమతులకు సంబంధించిన వ్యాపార లావాదేవీలు విజయవంతంగా కొనసాగిస్తారు..

**అక్టోబరు** ఈ మాసం సంఘంలో కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. రుణాలు తీరుతాయి. ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. చర్చా గోష్టులలో చురుకుగా పాల్గొంటారు. నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. ముఖ్యమైన వ్యవహారాలలో నిపుణుల సలహాను అనుసరించండి. కుటుంబ పురోగతి బాగుంటుంది. సంతాన విద్య విషయంలో జాగ్రత్త అవసరం. నిత్యం నాగసింధూరం ధరించండి.

**నవంబరు** ఈ మాసం శుభకార్య ప్రసంగాలు చోటు చేసుకుంటాయి. లౌక్యం లోపిస్తుంది. వెన్నునొప్పి బాధిస్తుంది. న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతారు. అర్థంలేని దీర్ఘాలోచనలు సాగిస్తారు. తానొకటి తలిస్తే దైవం ఒకటి తలచిందన్న విధంగా ఓ సంఘటన చోటు చేసుకుంటుంది. సంస్థాపరంగా తీసుకునే నిర్ణయాలకు మీరు బాధ్యత వహించవలసి వస్తుంది. కార్యాలయాలలో వ్యాపార కేంద్రాలలో కర్త, కర్మ,క్రియ అన్నీ మీరే అవుతారు. ఫలితాను మాత్రం పూర్తి స్థాయిలో అందుకోలేరు. అంతర్లీనమైన వేదాంత ధోరణిని కనబరుస్తారు. అనవసర విషయాలే ఈ మాసం ఎక్కువ ప్రాధాన్యతను సంతరించు కుంటాయి.

**డిసెంబరు** ఈ మాసం మీకు ఎంతమాత్రం సంబంధంలేని విషయాలకు గాను బాధ్యత వహించవలసి వస్తుంది. ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటారు. కుటుంబంలో చిన్నపాటి విభేదాలు చోటు చేసుకుంటాయి. ఇవి చిలికి చిలికి గాలివాన కాకుండా జాగ్రత్త వహించండి. మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి. అధిక ధనవ్యయాన్ని నిలువరించడంలో వైఫల్యం చెందుతారు. తింటే ఆయాసం, తినకపోతే నీరసం అన్న చందంగా ఆరోగ్యం ఒడిదుడుకులుగా ఉంటుంది. నిత్యం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవిని పూజించడం చెప్పదగినది. గ్రహణ జాగ్రత్తలు పాటించండి

MULUGU.COM

Copyright © 2011 mulugu.com All Rights Reserved